తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
17 అక్టోబర్ 2025
పేజీలు : 10

# జాగ్రత!




- దీపావళి ఆఫర్ల పేరుతో సైబర్ మోసాలకు గురికాకండి
- ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

మెదక్ జిల్లా బ్యూరో, (జనంసాక్షి): దీపావళి పండుగ సందర్భంగా "స్పెషల్ ఆఫర్"ల పేరుతో సైబర్ మోసగాళ్లు సోషల్ మీడియా, వాట్సాప్, ఎస్ఎంఎస్ ల ద్వారా నకిలీ వెబ్‌సైట్లు, లింకులు పంపి ప్రజలను మోసం చేస్తున్నారు. ఈ లింక్‌ల ద్వారా షాపింగ్ ఆఫర్లు, లాటరీలు, గిఫ్ట్ కూపన్లు వంటి ..మిగతా 2లో

● ప్రారంభమైన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్

# ఫెడరేషన్ క్రీడలు

**తరలివచ్చిన 33 జిల్లాల క్రీడాకారులు.. వ్యాయామ ఉపాధ్యాయులు**

- పటాన్చెరు లో ప్రారంభమైన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలు
- ముఖ్య అతిథులుగా హాజరైన కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్.
- విద్యార్థి దశ నుండే క్రీడల పై ఆసక్తి పెంపొందించాలి : ఎంపీ
- క్రీడల ద్వారా అద్భుత అవకాశాలు : సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య
- రాష్ట్ర, జాతీయ క్రీడలకు కేంద్రంగా పటాన్చెరు..
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





2

పండుగ వాతావరణంలో

# 4వ స్నాతకోత్సవం

**వైభవంగా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం**
**గౌరవ డాక్టరేట్ అందుకున్న ఎమ్మెస్న్ రెడ్డి, డా. మన్నె సత్యనారాయణ రెడ్డి**
**గవర్నర్ చేతుల మీదుగా బిరుదు అందుకున్న ఎమ్మెస్న్ రెడ్డి**
**సమాజానికి ఉపయోగపడేలా ఉండాలి**
**వేడుక సభలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**
**విద్యార్థులు మానవతా విలువలతో నడుస్తూ సమాజంలో వెలుగులు నింపాలి**
**ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ ప్రసంగం**
**12 మందికి పీహెచ్డీ పట్టాల పంపిణీ**

**మహబూబ్ నగర్ బ్యూరో 16( జనం సాక్షి)**
పాలమూరు యూనివర్సిటీ నాలుగవ స్నాతకోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. యూనివర్సిటీ ఛాన్సలర్ అయిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రధాన ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రముఖులకు అందజేసే గౌరవ డాక్టరేట్ బిరుదును ఈసారి ఎంఎస్ఎన్ ల్యాబ్స్ అధినేత ఏంఎస్ఎన్ రెడ్డికు బహుకరించారు. మహ బూబ్ నగర్ జిల్లా నుండి మొట్ట మొదటిసారిగా గౌరవ డాక్టరేట్ పట్టాను ఎమ్మెస్ రెడ్డి అందుకోవడం పారిశ్రా మికవేత్తల్లో హర్షం వ్యక్తం అవుతుంది.. ఉదయం 11 గంటల నుండి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ..మిగతా 2లో





సమస్యల పరిష్కారానికి

# పోషణ అభియాన్

**కలెక్టర్ ప్రావీణ్య**
**పిల్లలు బాగుంటేనే దేశం బాగుంటుంది: ఎంపీ రఘునందన్ రావు.**
**సమాజ నిర్మాణంలో అంగన్వాడీ సిబ్బంది పాత్ర కీలకం : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





2

# నిబంధనలు పాటించాల్సిందే!




- డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే కఠిన చర్యలు
- మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులకు శిక్ష
- శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు బుల్లెట్ బండ్ల సైలెన్సర్లు తొలగింపు
- అడ్డదిడ్డంగా రోడ్ల పైన బండ్లు పార్కింగ్ చేస్తే ఫైన్
- డి.ఎస్.పి. సత్తయ్య గౌడ్
- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి

**సంగారెడ్డి టౌన్, అక్టోబర్ 16 (జనం సాక్షి)**
స్పెషల్ డ్రైవ్ గత మూడు రోజుల నుండి వాహనాల తనిఖీ చేసి శబ్ద కాలుష్య నియంత్రణ చేసేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో వాహనాల తనిఖీ లో దొరికిన 106 సైలెన్సర్లను సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య , ట్రాఫిక్ సిఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రోడ్ రోలర్ తో సైలెన్సర్లను ధ్వంసం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, నెంబరు ప్లేట్లులేని వాహనాలపై, నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలపై, స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సంగారెడ్డి ..మిగతా 2లో



## సైబర్ మోసాలకు గురికాకండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రలోభాలు చూపి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇలాంటి ఫేక్ లింక్‌లు లేదా వెబ్‌సైట్లలో మీ వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ వివరాలు ఇవ్వకూడదని ప్రజలకు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సూచించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో నివేదిక ప్రకారం, అక్టోబర్ 1 నుండి తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా 390 మంది బాధితులు ఈరకమైన మోసాలకు గురై రూ. 8.5 లక్షలు కోల్పోయారు. **జిల్లా ఎస్పీ సూచనలు:** అధికారిక వెబ్‌సైట్లు లేదా యాప్‌ల ద్వారానే షాపింగ్ చేయాలి. సోషల్ మీడియా లింక్‌లు, ఏపీకే ఫైల్‌లు క్లిక్ చేయకూడదు. అధికారిక వెబ్‌సైట్లలో ఉన్న కస్టమర్ కేర్ నంబర్లను మాత్రమే ఉపయోగించాలి. ముందుగా చెల్లింపులు చేయకూడదుబీ సాధ్యమైనంత వరకు క్యాష్ ఆన్ డెలివరీ విధానాన్ని ఎంచుకోవాలి. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలి లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలి.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా డిఎస్పి సత్తయ్య మాట్లాడుతూ...రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని,నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. మూడు రోజులు డ్రైవ్ కాకుండా నిరంతరం ప్రక్రియ కొనసాగుతుందని తనిఖీలు ముమ్మారంగా చేస్తామని ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సంగారెడ్డి పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు వాహన యజమా నులు సరదాల గురించి పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం దుఃఖసాగరంలో మునిగిపోతుం దని తెలిపారు. సరదా ఎప్పుడు కూడా విషాదంగా మిగల వద్దన్నారు. ప్రతి వాహనదారుడు రవాణా శాఖ ఉత్తర్వుల మేరకు నెంబర్ ప్లేట్ వాహనాలకు బిగించుకోవాలి, తరచుగా నెంబరు ప్లేట్ లేని వాహనాల చోదకులు వేగంగా నడుపుతూ తోటి వాహదారులను, పాదాచారులను, భయభ్రాంతులకు గురిచేస్తున్నందున నంబరు ప్లేట్లులేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు, మరియు మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నెంబర్ ప్లేట్ లేని వాహనదారులు అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాలు నడుపుతునందున్న ప్రమాదం జరిగే అవకాశం ఉందని, నెంబర్ ప్లేట్ నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మోటార్ సైకిల్ పై ముగ్గురు ప్రయాణించ వద్దని, వాహనం నడిపే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంబడి ఉంచుకోవాలని ట్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. మరియు మోటార్ సైకిల్ వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలని, హెల్మెట్ మా శాసనం కాదు మీ సంక్షేమం, హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధం, రోడ్ చిన్నదైనా పెద్దదైన, పడితే ప్రమాదమే ఆదమరిస్తే విషాదమైన ఎక్కడైనా ఎప్పుడైనా చిన్నవారైన పెద్దవారైనా ప్రమాదం పొంచి ఉన్నదని ఎవరికెరుక అందుకే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రజలందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. నెంబర్ సరిగ్గా లేని వాహనాల పై కొంత మంది నేరస్తులు బండ్లపైన వచ్చి దొంగతనాలు చేయడం, చట్టవ్యతిరేక మైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తరచుగా స్పెష ల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులకు తల్లిదండ్రులకు శిక్ష, కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. టౌన్ సీఐ రమేష్ , రూరల్ సీఐ, క్రాంతి కుమార్, మహేష్, ఎస్సైలు రాజశేఖర్, మధుసూదన్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐలు సాయిలు, రాములు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## 12 మందికి పీహెచ్డీ పట్టాల పంపిణీ




మహబూబ్ నగర్ టౌన్ 16 (జనం సాక్షి ) : పాలమూరు యూనివర్సిటీ నాలుగవ నాతకోత్సవంలో పాల్గొన్న 12 మంది విద్యార్థులకు రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మపట్టాలు పంపిణీ చేశారు. వీరితో పాటు డిగ్రీ పీజీ ప్రొఫెషనల్ కోర్సులు ప్రథమ స్థానంలో నిలిచిన 83 మంది విద్యార్థులకు బంగారు పతకం పట్టాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐజిఎల్ఎస్ చౌహాన్, జిల్లా కలెక్టర్ విజయేందర్ బోయి, జిల్లా ఎస్పీ జానకి, వైస్ ఛాన్సర్ శ్రీ శ్రీనివాస్, మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఎన్ఎం శ్రీనివాసరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీలో అధికార ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలు

**పటాన్చెరు అక్టోబర్16(జనంసాక్షి)** 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ వాలీబాల్ పోటీలు పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో గురువారం ప్రారంభమయ్యాయి. ఆతిథ్యంలో 33 జిల్లాలకు చెందిన క్రీడాకారులు పోటీలకు హాజరయ్యారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడా జ్యోతిని అందించగా.. ముఖ్య అతిథులుగా హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరతోష్ పంకజ్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిలు క్రీడాజ్యోతిని వెలిగించి, క్రీడా పతాకాన్ని ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. క్రీడాకారులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్, సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ నిరంతరం క్రీడల అభివృద్ధిని కాంక్షించే ఎమ్మెల్యే లభించడం పటాన్చెరు ప్రజల అదృష్టం అన్నారు.150 కోట్ల జనాభా కలిగిన భారత దేశంలో క్రీడాకారుల ప్రాతినిధ్యం అతి స్వల్పమన్నారు. ఒలంపిక్ క్రీడల్లో భారతదేశ విజయాల సంఖ్య పెరగాలంటే విద్యార్థి దశనుండే చదువుతోపాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 2036 ఒలింపిక్స్ క్రీడలను భారతదేశంలో నిర్వహించేందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని తెలిపారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని కోరారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ రాష్ట్ర జాతీయస్థాయి క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచే క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారుల కోట ద్వారా ప్రథమ ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు. సొంత నిధులు వెచ్చించి రాష్ట్ర స్థాయి క్రీడలను పటాన్చెరు వేదికగా నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే జీఎంఆర్ ను ఆమె అభినందించారు. క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. రాబోయే రోజుల్లో జాతీయ క్రీడలకు సైతం పటాన్చెరు వేదికగా నిలువబోతోందని సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తూ జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందించడంతోపాటు వారి ప్రతిభను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో మినీ స్టేడియాలు నిర్మించి క్రీడాకారులకు భరోసా అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎస్పీ పరతోష్ పంకజ్ లు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు, కలెక్టర్ ప్రావిణ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఎస్పీ పరతోష్ పంకజ్లు వాలీబాల్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, సీఐ వినాయక్ రెడ్డిలు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాజేందర్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## 'పోషణ అభియాన్ : కలెక్టర్

పటాన్చెరువు అక్టోబర్16(జనంసాక్షి) ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలను పోషణ మాసంగా జరుపుకుంటూ, నెల రోజుల పాటు జిల్లాలో గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల్లో పౌష్టికాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. గురువారం నాడు పటాన్చెరువు లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోషణ మాసం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సంవత్సరం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు వివిధ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల్లో పోషకాహార లోపాలను తగ్గించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా పోషణ అభియాన్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయని, గత నెల జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం అని తెలిపారు. ప్రతి నెల పిల్లల బరువు, ఎత్తు కొలతలు ఖచ్చితంగా నమోదు చేసి రిపోర్టులు సమర్పించాలని ఆదేశించామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేసిన పిల్లలను దగ్గరలోని ప్రాథమిక చికిత్స కేంద్రంలో వైద్య పరీక్షలు చేయించాలి. అంగన్వాడీ సిబ్బంది, వైద్యుల సమన్వయంతో శ్యామ్ పిల్లల (పోషకాహార లోపం ఉన్న పిల్లల) సంఖ్యను తగ్గించేందుకు కృషి చేయాలని మంచి పోషకాహారం అందించడం అంగ న్వాడీ టీచర్లు, హెల్పర్ల బాధ్యత అని కలెక్టర్ సూచించారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ పిల్లలు బాగుంటేనే దేశం బాగుంటుందనీ భారతదేశం యువశక్తి తో నిండిన దేశం. భావి భారత పౌరులు ఆరోగ్యవంతంగా ఎదగాలంటే అంగన్వాడీ కేంద్రాల్లో అమలవుతున్న పోషణ కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం అవసరం అన్నారు.మన పెరటి తోటల్లో లభించే ఆకుకూరలు, కూరగాయలు, పప్పు దినుసులు వంటి స్థానిక ఆహార పదార్థాలు వాడటం ద్వారా అనేక పోషక లోపాలను నివారించవచ్చు. అంగన్వాడీ సిబ్బంది, ప్రజల్లో ఈ విషయంపై అవగాహన కల్పించాలి అని సూచించారు.ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్వాడీ సిబ్బంది పాత్ర మరువలేనిది. ఇంటింటికీ వెళ్లి గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరించడం అభినందనీయం అన్నారు. పోషణ మాసం ముగింపు సందర్భంగా 300 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, 50 మంది పిల్లలకు అక్షరాభ్యాసం, 50 మంది పిల్లలకు అన్న ప్రాశన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని సీడీపీఓలు చంద్రకళ, ప్రియాంక, సుశీల, మధులిక, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## 4వ స్నాతకోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కేంద్రంలో పర్యటించి వివిధ కార్యక్రమాలలో చురుకుగాపాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలమూరు యూనివర్సిటీ ఉపకులాధిపతి ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు డీన్స్ ఆఫ్ ఫ్యాకల్టీస్, ప్రిన్సిపాల్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

**సమాజానికి ఉపయోగపడేలా ఉండాలి : గవర్నర్**

పాలమూరు యూనివర్సిటీలో చదువుకునే విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే విధంగా నడుచుకోవాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. పి యు నాలుగవ స్నాతకోత్సవ కోసం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారుఛాన్సలర్ హోదాలో ఆయన మొట్టమొదట సారి మహబూబ్నగర్ వచ్చిన సందర్భంగా ఇక్కడి అధికార యంత్రంగా గవర్నర్కు ఘన స్వాగతం పలికింది. అనంతరం పియుల జరిగిన అధికారికి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నే సత్యనారాయణ రెడ్డి కు గౌరవ డాక్టరేకు ప్రధానం చేశారు. అనంతరం మాట్లాడుతూ కేవలం పట్టాల ప్రధాన వేడుక మాత్రమే కాదు, ఇది విద్యార్థుల కృషి ఉపాధ్యాయుల సేవ, తల్లిదండ్రుల త్యాగాలను స్మరించుకునే పవిత్ర సందర్భంగా పేర్కొన్నారు. ఉద్యోగ అసలు లక్ష్యం ఉద్యోగం సాధించడం మాత్రమే కాదు అది వ్యక్తిత్వాన్ని విలువలను జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం అని చెప్పారు. విద్యార్థులు ధైర్యం వినయం సేవా భావంతో సమాజానికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. పాలమూరు విశ్వవిద్యాలయం తక్కువ కాలంలోనే విద్య మౌలిక సదుపాయాల రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని ఆయన అభినందించారు పీఎం ఉష మేరు కంపోనేట్ పథకం కింద 100 కోట్లు మంజూరైనందుకు రాష్ట్ర ఉన్నత విద్యకు గర్వకారణం అని పేర్కొన్నారు. ప్రకృతి పరిరక్షణ పట్ల యువతలో అవగాహన పెంచడానికి భారత ప్రభుత్వం ఏక్ పేడ్ మాకేనా నామ్ కార్యక్రమాన్ని తెలంగాణ వ్యాప్తంగా విస్తరించాలని సూచించారు. విద్యార్థులు ఒక్కొక్కరు కనీసం ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించాలని పిలుపునిచ్చారు.జ్ఞానం మరియు సేవకుపాలమూరు విశ్వవిద్యాలయం ఒక దీపస్తంభంలా నిలవాలి ఛాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ కోరారు.ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ విశ్వవిద్యాలయం ప్రగతిని వివరించారు.గత రెండు సంవత్సరాల్లో విద్య, పరిశోధన, మౌలిక సదుపాయాల రంగాల్లో గణనీయమైన పురోగతిని సాధించామని తెలిపారు.ప్రస్తుతం ఐదు క్యాంపస్ కళాశాలలు, మూడు పీజీ సెంటర్లు, 24 కోర్సులు కొనసాగుతున్నాయని, ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాల, కొత్త హాస్టళ్లు, పరిశోధన కేంద్రాలు వంటి ప్రాజెక్టులు ?100 కోట్ల పీఎం ఉష పథకం కింద వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని వివరించారు. ఇప్పటివరకు 121 మంది పరిశోధక విద్యార్థులు ప్రవేశం పొందారని, ఈ సంవత్సరం 12 మంది డాక్టరేట్ పట్టాలు, 83 గోల్డ్ మెడల్స్ మరియు విద్యా పురస్కారాలు ప్రదానం చేయబడుతున్నాయని తెలిపారు.విశ్వవిద్యాలయ యన్ స్ స్ క్రీడా, పర్యావరణ, సాంస్కృతిక రంగాల్లో విద్యార్థుల చురుకైన భాగస్వామ్యాన్ని ప్రశంసించారు.పాలమూరు విశ్వవిద్యాలయం తెలంగాణలో అత్యంత వేగంగా ఎదుగుతున్న విద్యాసంస్థలలో ఒకటిగా నిలుస్తోంది అని గర్వంగా ప్రకటించారు. గౌరవ డాక్టరేట్ ప్రదానం: ఫార్మా రంగంలో విశిష్ట సేవలు, పరిశోధన, ఉపాధి అవకాశాల సృష్టి, మరియు సామాజిక సేవలలో విశేష కృషి చేసినందుకు డా. మన్నె సత్యనారాయణ రెడ్డికి విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.ఈ సందర్భంగా డాక్టోరల్ స్కాలర్స్, గోల్డ్ మెడలిస్ట్‌లు, మెరిట్ విద్యార్థులు, పట్టభద్రులకు పట్టాలు, పతకాలు అందజేయబడ్డాయి. వేదికపై ఛాన్సలర్ ఉపకులపతి ప్రధాన అతిథి , రిజిస్ట్రార్ కలిసి పట్టాభిషేకాలు నిర్వహించారు. ఈ నేలపై పుట్టిన బిడ్డగా పాలమూరు విశ్వవిద్యాలయం వేదిక నుంచి మాట్లాడటం గొప్ప గౌరవంగా ఉందని డా. మన్నె సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఒకప్పుడు వలసలకు పేరుగాంచిన పాలమూరు జిల్లా, ఇప్పుడు విద్య, ఆరోగ్యం, పరిశ్రమల రంగాల్లో అభివృద్ధి సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. విజయం కేవలం వ్యక్తిగత పురోగతి కాదని, సమాజానికి తిరిగి ఇచ్చే సేవతో కొలవాలని అన్నారు. గ్రాడ్యుయేట్ లు పాలమూరు విశ్వవిద్యాలయానికి బ్రాండ్ అంబాసిడర్లుగా, నిజాయితీ, కరుణ, ధైర్యం మీ జీవిత సూత్రాలు కావాలని ప్రేరేపించారు. విద్యార్థులు సాంకేతికత, పరిశోధన, ఆవిష్కరణలతో పాటు మానవతా విలువలు, నైతికత మరియు సేవా దృక్పథంను కలగలిపి దేశ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఉన్నత విద్యలో వస్తున్న సానుకూల మార్పులను ప్రస్తావిస్తూ, మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, స్టార్ట్-అప్ సంస్కృతిని ప్రోత్సహించడం ద్వారా భారతదేశం గ్లోబల్ నాలెడ్జ్ లీడర్‌గా అవతరించగలదని విశ్వాసం వ్యక్తం చేశారు.

# 2025-26 హాస్టళ్లలో కొత్త మెనూ : కలెక్టర్ సంతోష్

గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 16 (జనం సాక్షి) : 2025-26 విద్యా సంవత్సరానికి ఎస్.సి., ఎస్.టి., బి.సి. ప్రీ-మెట్రిక్ హాస్టళ్లలో కొత్త మెనూను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్. గురువారం ఐడీఓసీ తమ ఛాంబర్ నందు ఎస్.సి., ఎస్.టి., బి.సి. ప్రీ-మెట్రిక్ హాస్టళ్లలో 2025-26 మెనూ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఎస్.సి., ఎస్.టి., బి.సి. ప్రీ-మెట్రిక్ హాస్టళ్లలో 2025%-%26 విద్యా సంవత్సరానికి కొత్త,పోషకాహార మెనూ అమలులోకి వచ్చిందని తెలిపారు.మంచి ఆహారం,మంచి ఆరోగ్యం,మంచి విద్య ఈ మూడు ఒకదానికొకటి విడదీయరాని అంశాలు అని,విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి నాణ్యమైన ఆహారం అందించడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పడే విధంగా నిత్య ఆహారంలో పోషక పదార్థాలు ఉండేలా కొత్త మెనూను రూపొందించామని తెలిపారు. పిల్లల శ్రేయస్సు దృష్ట్యా ఆహారంలో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, వంటశాలల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. హాస్టళ్లలో వండే ప్రతి భోజనం తాజా పదార్థాలతో సిద్ధం చేయాలని, విద్యార్థులకు భోజనం సమయానికి అందించాలని



అధికారులకు సూచించారు. హాస్టల్ వంటగదులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షణ జరగాలని, నీటి వనరులు,నిల్వ ప్రదేశాలు శుభ్రంగా ఉంచాలని ఆయన అన్నారు.విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని,ఆహారంలో ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి అక్బర్ పాషా,ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ నుషిత, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో సీపీఆర్ చేస్తే కాపాడవచ్చు




నారాయణపేట జిల్లా బ్యూరో (జనం.సాక్షి): అకస్మాత్తుగా గుండె పోటుకు గురైన వ్యక్తులకు సకాలంలో సీ పీ ఆర్ చేసి ప్రాణాలను కాపాడవచ్చు అని, ఈ సీ పీ ఆర్ విధానంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో వైద్యాధికారులకు ఎం ఎల్ హెచ్ పి లకు సిపిఆర్ పై వేర్వేరుగా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ సిపిఆర్ చేయడం నేర్చుకోవడం వల్ల సగటు మనిషి ప్రాణాలను ఆగిపోయిన గుండెల్లో రక్తప్రసరణను మళ్లీ పెంపొందించడానికి అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ శిక్షణను ఉపయోగించుకోవాలని సూచించారు. సిపిఆర్ చేయడం నేర్చుకొని సగటు వ్యక్తి యొక్క ప్రాణాన్ని కాపాడడానికి కృషి చేయాలని ఆరోగ్య శాఖలోని సిబ్బంది మాత్రమే కాకుండా సగటు మనిషి ఎవరైనా కూడా దీన్ని నేర్చుకోవచ్చని చెప్పారు.ముఖ్యమైన అంశాలను వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో వైద్యాధికారులు పర్యవేక్షకులకు మరియు ఎమ్. ఎల్ . హెచ్. పి లకు సిపిఆర్ పైన శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే జయచంద్ర మోహన్ తో పాటు ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సత్య ప్రకాష్ ఎన్ సీ డి కోఆర్డినేటర్ విజయ్ కుమార్, అరవింద్ కుమార్,అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబం అండగా ఉంటాం



కల్వకుర్తి (జనం సాక్షి) : కల్వకుర్తి పట్టణానికి చెందిన టైలర్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యుడు నవాజ్ ఖాన్, సంవత్సరం క్రింద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విదితమే. మృతుని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో, టైలర్స్ అసోసియేషన్ తరఫున రూ 30,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.కె. వహీద్,సుల్తాన్ మాట్లాడుతూ..మన సంఘంలో సభ్యులు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం మా బాధ్యత అని నవాజ్ ఖాన్ మృతి చెందినప్పటి నుంచి ఆయన కుటుంబం ఎలాంటి కష్టాలు పడుతుందో మాకు తెలుసు అని ఈ ఆర్థిక సహాయం వారి బాధను తగ్గించకపోయినా కొంత భరోసా కలిగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్, సలీం, దస్తగిరి, శరత్ కుమార్, నాసరు, శ్రీను, సుజ్జీవన్ పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ ఆధ్వర్యంలో అవగాహన శిక్షణా కార్యక్రమం

నారాయణపేట (జనం సాక్షి) : ధన్వాడ లోని 108 అంబులెన్స్ ఆధ్వర్యంలో జూనియర్ కాలేజ్ విద్యార్థులకు సీపీర్ పై అవగాహన శిక్షణా కార్యక్రమ నిర్వహించబడింది.గుండెపోటు వచ్చినప్పుడు తక్షణ సహాయం అందించడానికి సీపీర్ విధానం ఎలా చేయాలి, అలాగే దాని ప్రాముఖ్యత ఏంటో గురించి ఈఎంటి భరత్ కుమార్ విద్యార్థులకు వివరణాత్మకంగా వివరించారు.ఈ కార్యక్రమంలో 108 నారాయణపేట జిల్లా మేనేజర్ సి.రాఘవేంద్ర, జూనియర్ కాలేజి ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అంజనేయులు, స్కూల్ సిబ్బంది సభ్యులు, పైల ట్లు ఆనంద్, రాజు ఈఎంటి భీంరెడ్డి లక్ష్మీ నారాయణ, పాల్గొన్నారు.

### ఎంబిబిఎస్‌లో మెడికల్ సీట్ సాధించిన

## కృష్ణవేణి హై స్కూల్ పూర్వ విద్యార్థిని లావణ్య..



మానవపాడు, అక్టోబర్ 16 (జనం సాక్షి ) : అల్లంపూర్ నియోజకవర్గం, ఉండవల్లికి చెందిన ఆటో డ్రైవర్ పెద్దయ్య కూతురు లావణ్య 2025లో మెడిసిన్ సీట్ సాధించింది. మొదటి విడత కౌన్సెలింగ్లో యాదాద్రి భువనగిరి, రెండో విడత కౌన్సిలింగ్ లో వనపర్తి ప్రభుత్వ వైద్య కాళాశాలలో సీటు వచ్చినట్లు విద్యార్థిని లావణ్య గురువారం తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణవేణి హై స్కూల్ ఉండవెల్లి పూర్వ విద్యార్థిని జి లావణ్య ను మెడికల్ సీటు సాధించినందుకు కృష్ణవేణి హై స్కూల్ ఉండవెల్లి ప్రిన్సిపాల్ మక్బూల్ బాష, యాజమాన్యం తరుపున విద్యార్థిని ప్రత్యే కంగా అభినందించి, గురువారం శాలువా పూలబోకే తో ఘనంగా సన్మానిం చడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ మేనేజ్మెంట్ వారు మాట్లా డుతూ.. తమ పాఠశాలలో చక్కటి విద్యని అందించిన ఉపాధ్యాయులను ప్రత్యే కంగా అభినందిస్తున్నామని వారు అన్నారు. ఒక ఆటో డ్రైవర్ పెద్దయ్య కూతురు లావణ్య తమ పాఠశాలలో విద్యను అభ్యసించి నీట్ ఎంబిబిఎస్ లో మెడికల్ సీటు రావడం చాలా అద్భుతమని.. ఉన్నత రంగంలో స్థిరపడాలని కోరుతూ.. డాక్టర్ గా వైద్య సేవలు అందించాలని కోరుతున్నామని తెలిపారు. మరియు ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థిని కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని పాఠశాల యజమాన్యం కోరారు.

## ప్రతి పశువుకు టీకాలు వేయించాలి




కృష్ణ, అక్టోబర్ 16 (జనం సాక్షి) :ప్రతి పశువుకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలనీ కృష్ణ మండల పశు వైద్య అధికారి రమణ సిద్ధార్థ తెలిపారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. బుధవారం మండలంలోని చేగుంట గ్రామంలో మండల వైద్యాధికారి రమణ సిద్ధార్థ ఆధ్వర్యంలో గాలి ఉంటూ వ్యాధి నివారణ టీకాలను ఎద్దులకు, ఆవులకు 145, బర్రెలు 15 మొత్తం 160 పశువులకు, వెటర్నరీ అసిస్టెంట్ లింగప్ప, గోపాల మిత్ర రామకృష్ణ, హనుమంతరావు పాల్గొని టీకాలు వేశారు. అనంతరం వైద్య అధికారి మాట్లాడుతూ పశువైద్య కార్యాలయంలో, గ్రామాల్లోని మూగజీవులకు, రైతులు కాలికుంటుంది వేయించాలని అన్నారు. పశువైద్య సిబ్బంది, బృందాలుగా, ఏర్పడి నెలరోజుల పాటు పాడి పశువులకు టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల రైతు ప్రత్యేక సద్వినియోగం చేసుకొని పశువులకు వ్యాధి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పశువులన్నింటికీ గాలి కుంటూ వ్యాధి అంటువ్యాధుల సంభవిస్తుందని ఈ వ్యాధి ఎక్కువగా మార్చి, ఏప్రిల్, ఆగస్టు, సెప్టెంబర్, మాసాలలో పశువుల సూకడం వలన పశువులలో ఉత్పాదక శక్తి ,పునరుత్పాదక సామర్థ్యం తగ్గిపోయి మృత్యువాత చెందుతాయన్నారు. కాబట్టి ఈ యొక్క వ్యాధి బారిన పశువులు పడకుండా ఉండటం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం, గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేయించడం జరుగుతుందన్నారు. జాతీయస్థాయిలో పశు వ్యాధుల నివారణ కార్యక్రమం నెల రోజుల పాటు జరుగుతుందని కృష్ణ మండలంలోని అక్టోబర్ 15 నుండి నవం బర్ 14 తారీఖ్ వరకు మండలంలోని గ్రామాల్లో అన్ని పశువులకు గాలికుంటి వ్యాధి నివారణ టీకాలు వేయబడుతుందని తెలిపారు. రైతులు తప్పకుండా ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహలింగప్ప, మాజీ సర్పంచ్ నాగప్ప, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాయక స్వామిని దర్శించుకున్న పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి



శ్రీరంగాపూర్ (జనం సాక్షి) శ్రీరంగాపూర్ మాజీ జెడ్పీటీసీ వనపర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేందర్ ప్రసాద్ గారి ఆహ్వానం మేరకు శ్రీ రంగనాయక స్వామి దేవాలయాన్ని గురువారం నాడు పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామి, ఎమ్మెల్సీ అలీ ఖాన్ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామి, ఎమ్మెల్సీ అలీ ఖాన్ లను పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి వారిని ప్రత్యేక దర్శనం కల్పించారు. దర్శన అనంతరం దేవాలయంలోని మ్యూజియంలో తంజాపూర్ శిల్పాలను, ఆలయం చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇంత విశిష్టమైన పురాతనమైనటువంటి దేవాలయం ఎంతో విశిష్టతతో కూడుకున్నదని దేవాలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు . ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వ కాంగ్రెస్ పాలనలో దేవాలయాన్ని పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయడం నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మాజీ జెడ్పీటీసీ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కళాశాలలో విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన




నాగర్ కర్నూల్, (జనంసాక్షి): ప్రతీ విద్యార్థి సి.పి.ఆర్ పై అవగాహన కలిగి ఉండాలని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు అన్నారు. గురువారం బిజినపల్లి మండలం పాలెం లో శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాలలో జంతు శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు సిపిఆర్ పై ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఎవరికైనా హఠాత్తుగా గుండెపోటు సంభవించినప్పుడు సిపిఆర్ చేసి ప్రాణాలను కాపాడవచ్చు అని సూచించారు. ఈ వర్క్ షాప్ లో ఈఎంటి పర్వతాలు హఠాత్తుగా గుండెపోటు సంభవించినప్పుడు గుండె, ఊపిరి ఆగినప్పుడు మరలా తిరిగి పనిచేసే విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఇలా చేయడం వలన వ్యక్తిని డాక్టర్ ను సందర్శించే వరకు ప్రాణాలతో ఉండేలా ఈ ప్రక్రియ చేస్తుందని తద్వారా మనం ప్రాణం పోకుండా చేసినవారు అవుతామని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా, కె సుప్మ, ప్రోగ్రాం కన్వీనర్ డా, సి నాగరాజు ,మెంబెర్స్ డా వి శ్రీనివాసులు, డి శివ, డా,ప్రియాంక 108 ఇంచార్జీ శ్రీను, ఎంపిహెచ్ ఓ రాజేశ్వర్, హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్, అధ్యాపకులు రాధాకుమారి, స్వప్న, నాగలింగం, మనోజ్ కుమార్, యాదగిరి, ప్రవలిత, ప్రకాష్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## కీ.శే పటేల్ రామచందర్ రెడ్డి వర్ధంతి హాజరైన ఎమ్మెల్యే



మల్దకల్ (జనంసాక్షి) : గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం పరిధిలోని కుర్తిరావుల చెరువు గ్రామానికి చెందిన జిల్లా సీనియర్ నాయకులుపటేల్ ప్రభాకర్ రెడ్డికుమారుడు కీర్తి శేషులు రామచందర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూలు వేసి నివాళులర్పించి తన ఆత్మ శాంతి కలగాలని భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి,మాజీఎంపీపీ విజయ్, నాయకులు చంద్రశేఖర్,రమేష్ రెడ్డి, శేషరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జన్మదిన సందర్భంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో నారాయణపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాంపురం శివారెడ్డి,ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవ రెడ్డి పార్టీ నాయకులు శాలువా, పూలమాల, జ్ఞాపికలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలు నెలకొల్పడా నికి ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని తెలియజేశా రు. వినీత్ జిల్లాకు ఎస్పీ గా వచ్చినప్పటి నుండి శాంతి భద్రతల పరిరక్షణలో తీసుకుం టున్న శ్రద్ధను కొనియాడా రు.చక్కటి వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ ఆయురారోగ్యాలతో జీవనం సాగించాలని ఆకాంక్షించారు. మార్కెట్ వైస్ ఛైర్మన్ కొంగనేరి హనుమంతు, మార్కెట్ డైరెక్టర్ శరణప్ప, మాజీ మార్కెట్ చైర్మన్ సరాఫ్

## నిర్మల్ దర్గా పీఠాధిపతిని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు




వనపర్తి బ్యూరో అక్టోబర్ 16 జనంసాక్షి : వనపర్తి పట్టణం నర్సింగయపల్లి హజరత్ సోఫీ హుస్సేని అలీ శా ఖదిరి సత్తారి సర్కార్ గందోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా నిర్మల్ దర్గా పీఠాధిపతి జీసాన్ పాషా ఖాద్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీసాన్ పాషా ఖాద్రి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని, భక్తి మార్గంలో మొహమ్మద్ ప్రవక్త ప్రబోధానాలను, పాటిస్తూ ప్రజలు మంచి జీవనం పాటించాలని పేర్కొన్నారు. గందోత్సవంలోఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ జహంగీర్, వనపర్తి జిల్లా బిఅరెస్ నాయకులు.మాజీ వక్ఫ్ఆస్తుల రక్షణ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు షేక్ జహంగీర్ మాట్లాడుతూ ప్రతినెలా జరిగే నెల ఫతేహా కు ప్రతి సంవత్సరం జరిగే ఈ గందోత్సవానికి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గతంలో టిఆర్ఎస్ సర్కార్ హయాంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,సహకారంతో 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించి, వసతులు కల్పించడం జరిగిందని, రాబోయే రోజులలో నిరంజన్ రెడ్డి,సహకారంతో ప్రజల ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతుల ను కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాలరాజు , నాయకులు సూర్యవంశం నరేందర్, ముస్లిం మత పెద్దలు జబ్బార్ , కమురు మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు శంషు, జాఫర్, నవాజ్, కలీం తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

## టపాసుల విక్రయదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి

నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 16(జనం సాక్షి):దీపావళి పండుగ సందర్భంగా జిల్లాలో టపాసులు విక్రయించే వ్యాపారులు తెలంగాణ ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని, అనుమతులు తీసుకోవడం తప్పనిసరి అని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. టపాసుల విక్రయ దుకాణాలు రద్దీ ప్రదేశాలు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాలు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు లేదా పెట్రోల్ బంకులు సమీపంలో అలాగే వివాదాస్పద స్థలాలలో ఏర్పాటు చేయరాదన్నారు. సంబంధిత తహసీల్దార్, ఫైర్ విభాగం , పోలీసు శాఖ సూచించిన ప్రదేశాల్లో మాత్రమే లైసెన్స్ ఉన్న వ్యాపారులు షాపులు నిర్వహించవలసిందిగా సూచించారు. లైసెన్స్ గడువు ముగిసిన వారు ముందస్తుగా పర్మిషన్/రిన్యువల్ తీసుకొని మాత్రమే టపాసుల విక్రయం కొనసాగించాలన్నారు, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్పీ హెచ్చరించారు.జిల్లా ప్రజలు కూడా భద్రతా నియమాలు పాటిస్తూ, పిల్లలను పెద్దల పర్యవేక్షణలో టపాసులు కాల్చేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు.

## ఐజ మండల అభివృద్ధి కొరకు ఎక్కడికైనా వెళ్తా



మానవపాడు, అక్టోబర్ 16, (జనం సాక్షి ) : ఐజ మండలంలో బిఆర్ఎస్‌కు పట్టున్న బీసీ నాయకుడు, సింగిల్ విండో మాజీ చైర్మన్ సంకాపురం రాముడు కాంగ్రెస్ లో చేరేందుకు ముహూర్తం ఫిక్స్ చేశారు. బుధవారం హైదరాబాదులో ఏఐసీసీ సెక్రెటరీ, అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ ఎ సంపత్ కుమార్ ను కలిసి విషయం తెలిసిందే. ఈనెల 17న ఐజ పట్టణంలోని ఆయన కార్యాలయంలో కాంగ్రెస్ లో చేరుతున్నట్లు సంకాపురం రాముడు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐజ మండలం అభివృద్ధి కొరకు అన్ని రంగాలలో ముందు ఉండేందుకు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నట్లు అయినా వీడియో ద్వారా తెలపడం జరిగింది. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి 2000 మంది పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయనతోపాటు మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని తెలిపారు.

## అక్రమంగా డీజిల్ తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16(జనం సాక్షి): నారా యణ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో కర్ణాటక రాష్ట్రం గుర్మీత్కల్ నుండి అర్ధరాత్రి అక్రమంగా ఎలాంటి పర్మిషన్ లేకుండా నారాయణపేట కు బొలెరో వాహనంలో డీజిల్ తరలిస్తుండగా నారాయణపేట ఎర్రగుట్ట వద్ద వాహనాల తనిఖీల్లో బొలెరో వాహనంలో ప్లాస్టిక్ డ్రమ్ములో 1100 లీటర్ డీజిల్ ను నారాయణపేట పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు .విచా రించగా కోటకొండకు చెందిన డ్రైవర్ ఎండి ఖాజా హుస్సేన్, అభంగాపూర్ కు చెందిన ఓనర్ కే చిన్నప్ప కర్ణాటక నుండి అభంగాపూర్ కి డీజిల్ తెచ్చి ఎక్కువ రేట్ కు అమ్ముతున్నా రని తెలిపినందున వారిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని నారాయణపేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# యుపిఎస్సీ పరీక్షలో సత్తా చాటిన నల్లమల విద్యార్థి మనోజ్ కుమార్

అచ్చంపేట అక్టోబర్ 16 జనం సాక్షి : అనుకుంటే సాధించలేనిది లేదంటూ నిరూపిస్తూ జాతీయ స్థాయిలో నిర్వహించే యుపిఎస్సీ పరీక్షలో విజయం సాధించి ఇండియన్ బ్యూరో ఆఫ్ మైనింగ్ డిపార్ట్మెంట్ లో జాబ్ సాధించిన నల్లమల్లకు ప్రాంతానికి చెందిన మనోజ్ కుమార్ వివరాల్లోకి వెళ్తే అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మాచారం గ్రామానికి చెందిన అంబరాములమ్మ బాలచంద్రయ్య దంపతులకు ఇద్దరు కూతుర్లు కుమారుడు మనోజ్ కుమార్ వీరిది నిరుపేద కుటుంబం వారు పడ్డ కష్టాలు పిల్లలు పడొద్దనే ఉద్దేశంతో కష్టపడి పిల్లలను చదివించారు చిన్నప్పటి నుంచే మనోజ్ కుమార్ చదువులో రాణిస్తూ 1 నుంచి 5 వ తరగతి వరకు మాచారంలో 6 నుంచి 10 వరకు కల్వకుర్తిలోని నిర్మల విద్యాలయంలో చదివాడు సోషల్ వెల్ఫేర్ గురుకులంలో ఇంటర్ సైఫాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశాడు అనంతరం తండ్రి మరణించడంతో ఒకవైపు చదువు మరోవైపు కుటుంబ బాధ్యతలను భుజాలపై మోస్తూ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి 2019లో ఎమ్మెస్సీ గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది ఎలాగైనా జీవితంలో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలనే కృత నిశ్చయంతో ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పార్ట్ టైమ్ జాబ్ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ 3 సంవత్సరాలుగా కష్టపడి చదువుతూ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవాడు మొదటి ప్రయత్నంలో యుపిఎస్సీలో విఫలమయ్యాడు అయిన పట్టు వదలకుండా 2వ ప్రయత్నంలో



2025లో నిర్వహించిన యుపిఎస్సీలో జాబ్ సాధించి ఇండియన్ బ్యూరో ఆఫ్ మైనింగ్ డిపార్ట్మెంట్ లో పోస్టింగ్ తీసుకోవడం జరిగిందని తెలిపారు తల్లి తండ్రుల శ్రమను మర్చిపోకుండా వారు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ప్రోత్సాహంతో జాబ్ సాధించడం గొప్ప విషయం అని స్నేహితులు పేర్కొన్నారు యుపిఎస్సీలో విజయం పట్ల కుటుంబ సభ్యులు స్నేహితులు సంతోషం వ్యక్తం చేశారు జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు అనంతరం మనోజ్ కుమార్ మాట్లాడుతూ యుపిఎస్సీలో మెరుగైన జాబ్ కోసం కష్టపడి చదువుతూ వచ్చిన అవకాశాన్ని సద్వినయోగం చేసుకుంటూ మరింత ముందుకు వెళ్తానని ఆశాభావం వ్యక్తంచేశారు తాను చిన్నప్పటి నుంచి కష్టాలను చూసి వచ్చిన వ్యక్తిని కాబట్టి నాలాంటి వారికి నాకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

## మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు!

**– పాల్గొన్న వనపర్తి జిల్లా ఆర్డీఎస్ సోషల్ మొబిలైజర్ కే. దివ్యభారతి**

రేవల్లి, (జనంసాక్షి) : గోపాల్ పేట మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో ఐ సి పి ఎస్, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీఎస్ సోషల్ మొబిలైజర్ కే. దివ్య భారతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూ ఓ సుధారాణి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ బాల్యవాహాలు జరగకుండా బాల కార్మికులు లేకుండా పిల్లలపై ఎలాంటి వేధింపులు జరగకుండా బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాలు బాలికకు, 21 సంవత్సరాలు లోపు మగ వ్యక్తికి వివాహం జరిపిన యెడల రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడును. అని పేర్కొన్నారు. ఎంసిపిసి కమిటీ మండలంలో బాల్యవివాహాలు జరగకుండా చూడాలి. బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతున్నాయని తెలిస్తే సంబంధిత అధికారుల సహాయంతో నిలుపుదల చేయాలి. పిల్లలు ఇంటి పనులు వ్యవసాయ పనులు సహా ఎలాంటి పనులకు వెళ్లకుండా చూడాలి. బాల్య వివాహాల వల్ల పిల్లలను పనిలోకి పంపడం వల్ల ఎదురయ్యే అనర్థాలను తల్లిదండ్రులకు, యజమానులకు అర్థమయ్యేలా చెప్పి వారిలో మార్పు తేవాలి. బడిలో పిల్లలను ఉపాధ్యాయులు కొట్టడం తిట్టడం లాంటివి చేయకుండా చూడాలి. బాలల బృందం గుర్తించిన సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలను వెతకాలి. బాలల హక్కులకు సంబంధించిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలి. మండలాన్ని బాలల స్నేహపూర్వక మండలం గా మార్చేందుకు కృషి చేయాలి. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల వ్యతిరేకంగా పోస్టర్స్ రిలీజ్ చేయడం జరిగింది. అన్ని విషయాల్లోనూ మండల, జిల్లా బాలల రక్షణ కమిటీలతో సమన్వయం చేసుకోవాలి. బాలలపై ఎలాంటి ఉల్లంఘనలు జరిగిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 మరియు పోలీస్ హెల్ప్ లైన్ 100 ,డిసిపిఓ కి సమాచారం అందించాలి అని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భవాని, సీనియర్ అసిస్టెంట్ రవికుమార్, జూనియర్ అసిస్టెంట్ సుజాత, ఏ ఆర్ ఐ ప్రసన్న లక్ష్మి, గోపాల్పేట ఎస్సై నరేష్ కుమార్, మెడికల్ ఆఫీసర్ చాంద్ పాష, వనపర్తి జిల్లా చైల్డ్ మ్యారేజ్ ఆఫీస్ ఎన్జీవో కే దివ్యభారతి సి డబ్ల్యూ ఆఫీస్ లక్ష్మీ, నాగరాజు, లోకేశ్వరి జిపిఓ ఆఫీసర్స్, బాలరాజు, మౌనిక, దివ్య, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ సంఘం లీడర్ నిర్మల పాల్గొన్నారు.

## మక్తల్ పాఠశాలలో మళ్లీ పురుగుల అన్నమే



మక్తల్ (జనంసాక్షి) : మక్తల్ పట్టణంలోని ప్రభుత్వం పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు పేర్కొంటున్న విషయం తెలిసిందే. తాజాగా ఇవాళ కూడా అలాంటి పరిస్తితే చోటు చేసుకుంది. అయితే పురుగులతో ఉన్న అన్నం తింటే ఏమవుతుంది మీ ఇంట్లో వస్తే ఇలాగే చేస్తారా.ఎందుకు రచ్చ చేస్తున్నారని హెడ్ మాస్టర్ పేర్కనడం గమనార్హం దీంతో విద్యార్థులు,హెడ్ మాస్టర్ మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఏబీవీపీ సంఘం మద్దతులో పాఠశాల ముందు విద్యార్థులు ధర్నా చేపట్టారు. గత మూడు,నాలుగు రోజుల నుంచి అన్నం, చారులో తెల్ల పురుగులు వస్తున్నాయని.పలుమార్లు ప్రధానోపాధ్యాయుడి దృష్టికి తీసుకెల్లినా పట్టించుకోవడం లేదన్నారు.అన్నం తినలేక చెత్తకుండీలో పడేస్తున్నామని చెప్పారు. స్థానిక మండల విద్యాధికారి అనిల్ గౌడ్ వచ్చి వివరించిన అధికారులను, హెడ్ మాస్టర్ ని నిలదీసినా కానీ అదే సీన్ రిపీట్ కావడం గమనార్హం.పాఠశాల హెడ్ మాస్టర్ పురుగులు అన్నం తింటే ఏమవుతుంది. అని మాట్లాడటం చాలా బాధ వేసిందని విద్యార్థులు వాపోయారు. ముఖ్యంగా వంటవాళ్లకు ప్రధానోపాధ్యాయుడు వత్తాసు పలకడం వెనుక ఆంతర్యం ఏంటని.ఏబీవీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. మరోవైపు విద్యార్థులు, ఏబీవీపీ నాయకులు ధర్నా చేపడుతున్నారనే విషయం తెలుసుకున్న తహాశీల్దార్ సతీష్ కుమార్ జిల్లా సివిల్ సప్లై అధికారి, విద్యాధికారి గోవిందరాజులు విద్యార్థినిలను శాంతింపజేసి చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. మెను ప్రకారం.. విద్యార్థులకు భోజనం వడ్డించాలని.హెడ్ మాస్టర్, ఏజెన్సీలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాలకు ఇచ్చిన బియ్యాన్ని గోదామ్ కి పంపించి కొత్త బియ్యాన్ని సరఫరా చేయాలని సివిల్ సప్లై అధికారులకు జిల్లా విద్యాధికారి గోవిందరాజులు చెప్పారు. ఎబివిపి రాష్ట్ర నాయకులు వినయ్ కుమార్, అనిల్, సందీప్,అభి, నవీన్, బంటి, నాగేంద్ర,నరేందర్ పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనంలేక పస్తులు

మల్దకల్ : జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం కుర్తిరావులచెరువు గ్రామంలోని ప్రాథమిక,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నెల రోజులు నిలిచిపోయిన సంబంధిత అధికారులు యంత్రాంగం పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కూడా పై అధికారులకు తెలియపరచకుండగా గోప్యంగా నెల రోజులు భోజనం లేకుండా విద్యార్థులు ఇంటి దగ్గరనే భోజనం చేసి పాఠశాలకు వస్తున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 97 మంది విద్యార్థులు,ప్రాథమిక పాఠశాలలో 87 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. గ్రామంలో వంట ఏజెన్సీ వండేవారు బందు చేయడంతో తాత్కాలికంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెండు పాఠశాలలో మధ్యాహ్న భోజనము వండించాల్సిన బాధ్యత కూడా వారు పై ఉన్నప్పటికీ వారుతమకేమి పట్టినట్టుగా వ్యవహరించినట్లు గ్రామస్తులు అంటున్నారు.ఈ విషయాన్ని పై అధికారులకు విన్నవించకుండా స్థానిక ప్రధానోపాధ్యాయులు పట్టించుకోకపోవడం వలన ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయని వారు అంటున్నారు.ఆయా గ్రామాలలోని పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం పై పరవేక్షణ కూడా కొరవడింది. స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కూడా మధ్యాహ్న భోజనం పై ముందస్తుఎలాంటి చర్యలు తీసుకోకుండా నెల రోజులుపాటు మధ్యాహ్నం భోజనం ఆగిపోయినప్పటికీ ఎందుకు పట్టించుకోలేదని గ్రామస్తులు విద్యార్థులు తల్లిదండ్రులు అంటున్నారు. వెంటనే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కుర్తి రావులచెరువు రెండు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గురువారం ఇన్చార్జ్ ఎంఈఓ సురేష్ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశమై మధ్యాహ్నం భోజన పథకం తాత్కాలికంగా శుక్రవారంనుండి అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు.



# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు వేతనాలు ఇవ్వాలి

**సంగారెడ్డి టౌన్ అక్టోబర్ 16 (జనం సాక్షి)** : జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న 2 నెలల వేతనాలు విడుదల చేయాలని గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక డి ఎం ఎం హెచ్ వో కార్యాలయంలో ఏవో శ్రీహరి కి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ.. ఎన్ హెచ్ ఎం పరిధిలో పని చేస్తున్న అర్బన్ హెల్త్, ఏఎన్ఎం, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీ, ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గత 2 నెలల నుండి పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు ఉద్యోగులందరికీ 2 నెలల వేతనం పి.ఆర్.సి. ఏరియర్స్ వెంటనే విడుదల చేయాలని, ఆయన ప్రభు త్వానికి డిమాండ్ చేశారు. 2018లో 510 జీ.వో.లో నష్టపోయిన 4000 కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని నష్టపోయిన ఉద్యోగుల వారి ఎన్ హెచ్ ఎం. ఉద్యోగులు అర్బన్ హెల్త్ సెంటర్ లోపనిచేస్తున్న పబ్లిక్ హెల్త్ మేనేజర్, అకౌంటెంట్, ఎం.ఎన్.ఓ, వాచ్ మెన్, స్వీపర్, బ్లాక్ లెవెల్ అకౌంటెంట్స్, బస్తీ దావఖన సపోర్టింగ్ స్టాప్, ఎస్.ఎన్. సి.యు. డాటా ఎంట్రీ ఆపరేటర్, డిస్ట్రిక్ ఎర్లీ ఎంట్రవెన్షన్ సెంటర్ లో డెంటల్ టెక్నీషియన్ సోషల్ వర్కర్, ఆర్.కే.ఎస్.కే. న్యూట్రిషన్ కౌన్సిలర్, ఎన్.సి.డి. కౌన్సిలర్, ఓ.టి. టెక్నీషియన్/ ఓ.టి అసిస్టెంట్, ఎస్.ఎన్.సి యు సపోర్టింగ్ స్టాప్, బ్లడ్ బ్యాంక్ లో డి.ఈ.ఓ, డ్రైవర్స్ టీ. - హబ్ డాటా ఎంట్రీ ఆపరేటర్, ల్యాబ్ అటెండర్,



పి.హెచ్.సి. డాటా ఎంట్రీ ఆపరేటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాంటిజెంటీ వర్కర్స్, ఎన్.ఆర్.సి. సపోర్టింగ్ స్టాఫ్ , ఆయుష్ ఎస్.ఎన్.ఓ / ఎం.ఎన్.ఓ. , ఎం.సి. హెచ్. స్టాప్, ఫిజియోథెరపిస్ట్, ఎస్. టి. ఎల్.ఎ స్.టీ.బీ. ఆల్ క్యాడర్స్, లేప్రోసి ఆల్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్స్, అండ్ వీరందరికీ తక్కువ వేతనం వస్తున్నాయి వీరందరూ కూడా 510 జీవోలో మిస్ అయినవాళ్లు ఉద్యోగులందరికీ రెగ్యులర్ ఉద్యోగుల యొక్క బేసిక్ వేతనం అమలు చేయాలి, మహిళా ఉద్యోగులకు 180 రోజులు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలి, ప్రతినెల 1వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ , ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు,రాజు కే,సదానందం నాయకులు విజయ్ శంకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుంతలమయంగా తాడూరు-చిట్యాల రోడ్డు

### కనీస మరమ్మతులు చేపట్టాలని డిమాండ్

### పట్టించుకోని అధికారులు పాలకులు..



చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 16 : జనగామ-సిద్దిపేట జాతీయ రహదారి ఆవరణలో తాడూరు క్రాస్ రోడ్డు నుంచి తాడూర్, చిట్యాల, దానంపల్లి, అర్జున్ పట్ల, కమలాయపల్లి ఇతర ప్రాంతాలకు వెళ్లే రహదారి అధ్వానంగా మారి ఆ రోడ్లపై ప్రయాణం చేయాలంటే వాహనదారులకు ఇటు ప్రయాణికులకు నరకప్రాయంగా మారింది. గుంతలయంగా మారడంతో ఆ రోడ్లపై ప్రయాణం చేసే వాహనదారులు ప్రమాదాలబారిన పడుతూ క్షతగాత్రులవుతున్నారు. ఇందుకు ప్రధానంగా నాటి, నేటి ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రోడ్ల ఆలనా పాలనా పట్టించుకోకపోవడంతో రోజురోజుకు రోడ్ల నాణ్యతలు దెబ్బతిని వాటికి కంకరరాళ్లు, తారు, ఇతర మెటీరియల్ విడిపోయి గుంతలమయంగా మారాయి. ఇటీవల కురిసిన వర్షాలకు ఆ గుంతలు కాస్తా పెరుగుతూ రహదారి డొంకరోడ్లను తలపిస్తున్నాయి. ఆ రోడ్లపై ప్రయాణించే వాహనదారులకు నడుం నొప్పులు, ఇతరత్రా అనారోగ్య సమస్యల బారిన పడుతున్నామని, అంతేకాక వాహనాలు కూడా టైర్లు దెబ్బతినడం జరుగుతుందని వాహనచోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేర్యాల, సిద్దిపేటలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులకు 108 అంబులెన్సు ద్వారా రోగులు వెళ్లాలంటే సరైన సమయానికి గమ్యం చేరక ప్రాణాలు వదులుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి రోడ్డు ప్రయాణం సురక్షితంగా జరిగేలా గుంతలు పూడ్చి కనీస మరమ్మతులు చేపట్టాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## విద్యా ప్రమాణాలు పెంపొందించాలీ



నాగర్ కర్నూల్, (జనంసాక్షి): గురువారం పట్టణ కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల, సుబ్రహ్మణ్య దేవస్థానం వద్ద ఉన్న ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక పాఠశాల తూడూకుర్తి ప్రాథమిక పాఠశాల కారువంగా పాఠశాలలను డిఈవో రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయాపాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలను డిఇఓ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని సూచించారు. వారికి అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించాలన్నారు. విద్యార్థులను చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా బోధించాలని సూచించారు. ఉపాధ్యాయులు ఖచ్చితంగా సమయ పాలన పాటించాలన్నారు. అనంతరం పట్టణంలోని శారద మెమోరియల్ ప్రైవేట్ పాఠశాలలను డిఈవో సందర్శించి విద్యార్థులకు అందుతున్న బోధనా ప్రమా ణాలను పరిశీలించారు. విద్యార్థులను ఒత్తిడికి గురి చేయకుండా, మెరుగైన విద్యను అందించాలని సూచించారు. విధిగా ప్రభుత్వ సూచనలు పాటించి విద్యార్థులకు నాణ్యమైన బోధనలను అందించాలని సూచించారు. డిఇఓ వెంట సెక్టోరియల్ అధికారులు బరపటి వెంకటయ్య, నూరుద్దీన్ అధికారులు ఎంఈఓ ఉన్నారు.

## ఐకెపి వివోఏల ముందస్తు అరెస్ట్...

చిలప్ చెడ్,జనంసాక్షి : ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలని హైదరాబాదులోని సెర్ఫ్ ఆఫీస్ ముట్టడికి వెళుతున్న ఐకెపి వీవోఏలను చిలప్ చేడ్ మండల పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం మండల వివోఏలు మాట్లాడుతూ ప్రతినెలా కనీసం రూ.20వేల జీతం ఇవ్వాలని. ప్రతి గ్రామ సంఘానికి ట్యాబ్, నెట్వర్క్ సౌకర్యం కల్పించాలన్నారు. 58 జీవో రద్దు చేసి సెర్ఫ్ ఉద్యోగుల గుర్తించాలన్నారు. రాష్టంలో ఉన్న ప్రతి ఒక్క వివోఏ లకు ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ కల్పిస్తూ,ప్రమాద బీమా కల్పించాలన్నారు. గ్రామ సంఘాల ట్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలని కోరారు. అర్హులైన వారికి సీసీలుగా పదోన్నతులు కల్పించాలన్నారు. బకాయి పాడిన శ్రీనిధి నిధులు వెంటనే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు వీరమణి, బాగయ్య, మాధవి, రేణుక, సరిత, లక్ష్మి, మంజుల తదితరులు ఉన్నారు.

## తహసిల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

మల్దకల్ (జనంసాక్షి)తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్,గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో 16 రోజుల కార్యక్రమములో భాగంగా గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ, ఉపాధి హామి కార్మికులతో ప్రపంచ ఆహార దినాన్ని-ప్రపంచ ఆకలి దినసంగా నిరసిస్తూ గ్రామాల్లో గుర్తించిన పలు సమస్యలపై తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు.వృద్ధాప్య పెన్షన్ కాకుండా 60 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఉద్యోగ విరమణ పెన్షన్ నెలకు రూ. 5,000/ తగ్గకుండా ఇవ్వాలని,మహిళలకు ప్రసూతి ప్రయోజనం చట్టం ప్రకారం 6 నెలలు పాటు రూ.10,000/ చొప్పున 60,000 ఇవ్వాలని,దేశ పౌరులుగాసమానత్వమూ, ఆత్మ గౌరవమూ కాపాడు కోవడానికి,తరతరాలుగా కూలీ బ్రతుకు నుండి మేము విముక్తి పొందడానికి, స్థిర జీవనోపాధిని పొందడానికి, భూమి లేని ప్రతి గ్రామీణ కుటుంబానికి 5 ఎకరాల భూమి ఇచ్చిసాగు యోగ్యంగా అభివృద్ధి చేసి,సాగు నీటి సౌకర్యం కల్పించాలిన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా మహిళా కార్యదర్శి టి పద్మ, దళిత నాయకులు చిన్నయ్య, గంగమ్మ,భీమమ్మ,కవిత, సాయిలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బంద్ కు బీఆర్ఎస్ మద్దతు.

బెజ్జంకి,అక్టోబర్ 16,(జనం సాక్షి):బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాజ్యాంగం కల్పించిన హక్కు అని దాన్ని సాధించడం కోసం తెలంగాణ బందుకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మైపాల్ రెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. రాష్ట్రంలోని రైతులు,యువకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని గ్రహించిందుకే బీసీ కోటాను కాంగ్రెస్ సర్కారు తెరపైకి తీసుకొచ్చి పూటకో మాటగా మాట్లాడుతున్నారని దీన్ని ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో తగిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారని మహిపాల్ రెడ్డి అన్నారు.పార్లమెంట్‌లో పోరాటాన్ని పక్కనబెట్టి,జంతర్ మంతర్ వద్ద ధర్నా పేరిట డ్రామా చేసిందని,బీసీ రిజర్వేషన్ లపై మోసం చేసిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్తేనే బీసీలకు 42 శాతం కోటా సాధ్యమని, రిజర్వే షన్లు సాధ్యం కాదనే ఆ ధర్నాకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ముఖం చాటేశారని ఎద్దేవా చేశారు.సీఎం రేవంత్‌రెడ్డి చెల్లని జీవో ఇచ్చి బీసీ వర్గాలను దగా చేశారని,జీవో రాగానే కొందరు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషే కాలు చేశారని,కేసీఆర్ హయాంలోనే బీసీలకు మేలు జరిగిందని, అసెంబ్లీ లోనూ రిజర్వేషన్లు పెంచా లని తీర్మానం చేశారని,కేసీఆర్ నాయకత్వమే బల హీనవర్గాలకు శ్రీరామరక్ష చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే క్యాబినెట్‌లోని మూడు ఖాళీలను బీసీలకు ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్‌ను సన్మానించిన అల్లా బకాష్



మానవపాడు, (జనం సాక్షి ) : గద్వాల జిల్లాలో సంఘటన సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా.. అలాగే జిల్లా డిసిసి అధ్యక్షులు నియామక భాగంలో ఎర్రవల్లి మండలంలో, గద్వాల జిల్లా అబ్జర్వర్ అయినటువంటి.. పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణ స్వామికి, మరియు ఏఐసీసీ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ గార్లను శాలువాతో గురువారం ఇటిక్యాల మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండి అల్ల బకాష్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి సన్మానించడం జరిగినది.. ఈ కార్యక్రమంలో ఎడవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందెబోయిన వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ పల్లి నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## బీసీ బంద్ ను జయప్రదం చేద్దాం



జడ్చర్ల, (జనంసాక్షి): రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 18న బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే బంద్ ను జయప్రదం చేయాలని బిసి, ప్రజా సంఘాల నాయకులు పులుపునిచ్చారు. గురువారం జడ్చర్ల అంబేద్కర్ కళాభవన్ లో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో బందుకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధత కూడిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసి, స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల పిలుపు మేరకు 18 శనివారం నిర్వహించే బంద్ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, సంస్థలు, వ్యాపారులు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, నాయకులు బాలవర్ధన్ గౌడ్, నడిమింటి శ్రీనివాస్, ప్రనిల్ చందర్, శ్రీకాంత్, జహంగీర్, జంగయ్య, బాలరాజు, మాజీ సర్పంచ్ రేణుకమ్మ, పిట్టల మురళి, జక్కా చంద్ర మోహన్, తెలుగు సత్తయ్య, కృష్ణయ్య, రమేష్, శ్రీనివాస్ యాదవ్, నిరంజన్, నర్సింలు, విజయ్, శేఖర్, జాంగిర్ పాషా, కరాటే శ్రీను, శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు.

## టీఎన్జీవో నూతన కార్యవర్గం కలెక్టర్ కు ఘన సన్మానం



నాగర్ కర్నూల్, (జనంసాక్షి): టీఎన్జీవో యూనియన్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యవర్గం ఇటీవల నూతనంగా ఎన్నుకున్నందుకు నాగర్ కర్నూల్ ఐడిఓసి లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు బావండ్ల వెంకటేష్, కార్యదర్శి ఎండి షర్ఫుద్దీన్, కోశాధికారి వై బాలరాజు, ఓ శ్రీనువాసులు, బాలాజీ, చెన్నకేశవులు, కళ్యాణ్, మరియు నూతన జిల్లా కార్యవర్గం, వివిధ యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరి



చిలప్ చేడ్,జనంసాక్షి :-మండలంలోని చిట్కూల్ గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 7వ విడత జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం సందర్భంగా గ్రామంలో 4 నెలల పైబడిన పశువులన్నీటికీ ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. గాలికుంటు వ్యాధి వైరస్ వలన సోకుతుంది. ఈవ్యాధి సోకడం వల్ల పశువులలో ఉత్పాదక శక్తి ,పునరుత్పత్తి శక్తి సామర్థ్యం తగ్గుతుంది. ఈవ్యాధి సంభవిస్తే పాడి రైతులకు ఆర్థికంగా ఎక్కువ నష్టం సంభవిస్తుంది అందువల్ల నాలుగు నెలల వయసు దాటిన దూడలకు,పెద్ద పశువులకు ఏడాదికి రెండు సార్లు అనగా 6 నెలలకు ఒకసారి వ్యాధి నిరోధక టీకాలు కచ్చితంగ వేయించుకోవాలి. ఈరోజు కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డా. వినోద్ కుమార్,ఎల్ ఎస్ ఎ గటయ్య , విఎ యాదయ్య, శంకరయ్య, సతీష్, రైతులు పాల్గొన్నారు.

## ఉరేసుకున వ్యక్తి ఆత్మహత్య

సంగారెడ్డి టౌన్ అక్టోబర్ 16 (జనం సాక్షి) : సంగారెడ్డి లోని సదాశివ నగర్ కాలనీకి చెందిన మన్నే రాజశేఖర్ (39) అనే వ్యక్తి గురువారం కుటుంబ కలహాల కారణంగా ఇంట్లో ఎవరు లేని సమయం లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు రూరల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకొన గా కుటుంబ కలహాల కారణంగా ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు తెలిసిందని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ వివరించారు.

## మద్యానికి బానిసై వ్యక్తి మృతి



రేవల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి) : గోపాల్ పేట మండలంలోని బుద్ధారం గ్రామానికి చెందిన రవీంద్ర గౌడ్ తండ్రి బాలన్న గౌడ్, వయస్సు 42, సుమారుగా 10 సంవత్సరాల నుండి మద్యానికి అలవాటు పడ్డాడు. గురువారం గోపాల్ పేట నుండి ఏదుట్ల రూట్ లో రోడ్డు పక్కన బోర్లా పడి మృతి చెందాడు. మృతునికి ఇద్దరూ ఆడపిల్లలు సంతానం కలరు. భార్య భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు గోపాల్ పేట ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## రాజోలిలో వీవోఏల ముందస్తు అరెస్ట్



రాజోలి, అక్టోబర్ 16 (జనంసాక్షి) : ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలని హైదరాబాదు లోని సెర్ప్ ఆఫీస్ ముట్టడికి వెళుతున్న ఐకెపి వీవోఏలను రాజోలి మండల పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం వివోఏ మండల అధ్యక్షుడు రేపల్లె రాజేష్ మాట్లాడుతూ..ప్రతినెలా కనీసం రూ.20వేల జీతం ఇవ్వాలని, ప్రతి గ్రామానికి సంఘానికి ట్యాబ్, నెట్‌వర్క్ సౌకర్యం కల్పించాలన్నారు. 58 జీవో రద్దు చేసి సెర్ప్ ఉద్యోగుల గుర్తించాలన్నారు. ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్, ప్రమాద బీమా కల్పించాలన్నారు. గ్రామ సంఘాల ట్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలని కోరారు. అర్హులైన వారికి సీసీలుగా పదోన్నతులు కల్పించాలన్నారు. బకాయి పాడిన శ్రీనిధి నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్ కు తరలించిన వారిలో వీవోఏలు చిన్న హనుమంతు, సుధీర్, శేఖర్, రజియా బేగం, కృష్ణయ్య ఉన్నారు.

## గ్రామ సభలో అభివృద్ధి ప్రణాళిక



కృష్ణ, అక్టోబర్ 16 (జనం సాక్షి): కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించి అభివృద్ధి ప్రణాళిక రూపొందించారు. అందులో 2024 – 25 ఆర్థిక సంవత్సరం లో సామాజిక తనిఖీ గురించి 11 పనులు చేయడం జరిగిందని పంచాయతీ అధికారులు తెలిపారు. 233 జాబ్ కార్డ్స్ పనిచేయడం జరిగిందన్నారు. అనంతరం ఉపాధి హామీ పథకం పై అవగాహన కల్పించారు. ఉపాధి పథకంలో కార్మికులకు ఖర్చుల, బడ్జెట్ పై వివరాలను పిఆర్పి నరేష్ అడిగినారు. సామాజిక తనికే బృందం 13.10.2025 నుండి 15.10.2025 వరకు సామాజిక తనిఖీ బృందం గ్రామంలో ఇంటింటికి తిరిగి తనికి చేయడం జరిగింది. గ్రామసభలో పిఆర్పి నరేష్ ఒక సంవత్సరంలో లేబర్ బడ్జెట్ ఖర్చుల అంశాలు పై వివరించారు. వేజ్ పేమెంట్ 9,43,118 రూపాయలు, మెటీరియల్ పేమెంట్ 41,486, మొత్తం పేమెంట్ 9,8464 రూపాయలు, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎంపిడిఓ విజయ్ లక్ష్మీ, పంచాయతీ సెక్రెటరీ రఘు స్వామి, పంచాయతీ సహాయకుడు స్టాఫ్ సి తిమ్మరాజు, ఉపాధి హామీ కూలీలు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## పీఆర్‌టీయూటీఎస్ జిల్లా సర్వసభ్య సమావేశం నేడు



నంగునూరు, అక్టోబర్ 16 (జనం సాక్షి ) పీఆర్టీయూ టీఎస్ సిద్దిపేట జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం శుక్రవారం సిద్దిపేటలో కుంద భూదేవి గార్డెన్లో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి, అదరాసుపల్లి శశిధర శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5.30 గంటలకు జరిగే ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ, వరంగల్ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి, పీ ఆర్ టీ యూ టీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పుల్గం దామోదర్ రెడ్డి సుంకరి బిక్షంగౌడ్, రాష్ట్ర నాయకుడు వంగ మహేందర్ రెడ్డి తదితరులు అతిథులుగా హాజరవుతారని తెలిపారు. సంవత్సర కాలంగా పీఆర్టీయూ సిద్దిపేట జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలపై ప్రధాన కార్యదర్శి నివేదిక ప్రవేశ పెడతారని, దీనిపై చర్చ అనంతరం సర్వసభ్య సమావేశంలో ఆమోదం తెలుపుతారని చెప్పారు. ఈ సందర్భంగా విశిష్ట రంగాల్లో కృషి చేస్తున్న పీఆర్టీయూ నాయకులకు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, ప్రాథమిక సభ్యులు హాజరు కావాలని కోరారు.

# రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

సంగారెడ్డి, అక్టోబర్ 15( జనం సాక్షి) : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం, పోలీసు ఫ్లాగ్ డే ను పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లాలో గల ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు "ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్" కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే ,పోలీసు అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈ నెల 21 నుంచి 31 వరకు నిర్వహించనున్న వారోత్సవాలలో భాగంగా "అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన ప్రకృతి వైపరీత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే" అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2024 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటి వరకు తీసిన 3-ఫోటోలు, తక్కువ నిడివి (3-నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ మాత్రమే ఈ పోటీల నామినేషన్లకు పంపించాల్సి వుంటుందన్నారు. షార్ట్ ఫిలిమ్స్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 x 8 సైజ్ 3-ఫోటోలను పెన్ డ్రైవ్ లో సాఫ్ట్ కాపీని రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈ నెల 22వ తేదీలోపు సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ పి.ఆర్.వో సెక్షన్ లో అందజేయాలన్నారు. మరిన్ని వివరాల కోసం పి.ఆర్.వో నెంబర్



8712539040 కు సంప్రదించాలని ఎస్పీ సూచించారు.

# పార్టీ కోసం సైనికుడీల పనిచేయాలి

**కార్యకర్తల మధ్య ఉన్నవారికి కాంగ్రెస్ పార్టీలో పదవులు**

**ఎ ఐసిసి నేషనల్ సెక్రెటరీ జరీనా**




జోగిపేట అక్టోబర్ 16(జనం సాక్షి ) : కాంగ్రెస్ పార్టీ అంటేనే సముద్రం లాంటిదని అందులో పని చేయాలంటే మంచి అనుభవం పొంది ఉండాలని ముఖ్యంగా కార్యకర్తల మధ్య నుండి వచ్చిన వారికి ఉన్నత పదవులు లభిస్తాయి అని ఇలాంటివారిని డిసిసి ప్రెసిడెంట్ గా ఎన్నుకోవడం జరుగుతుందని ఎ ఐసిసి సెక్రెటరీ జరిన అన్నారు డిసిసి ఎన్నికల పరిశీలకులుగా వచ్చిన ఆమె జోగిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్త ల సమావేశంలో న్యూస్ మాట్లాడారు డిసిసి అధ్యక్షుల పదవులను గతంలో కాకుండా కార్యకర్తల మధ్యనుండే ఎన్నుకోవడం జరుగుతుంది అన్నారు ఇలాంటివి ఛత్తీస్గఢ్ గుజరాత్ రాష్ట్రాల్లో కూడా కార్యకర్తల అభిప్రాయాల మీదకే పదవులు కల్పించామన్నారు 18 వరకు డిసిసి పదవికి దరఖాస్తు చేసుకోవాలన్నారు ఆరు మంది పేర్లను ఢిల్లీ ఏఐసీసీ పరిశీలిస్తుందని అనంతరం ఎంపిక చేస్తామన్నారు పార్టీ కోసం సైనికుడిలా పని చేయాలని ఆమె సూచించార జిల్లా అధ్యక్ష ఎన్నిక తర్వాత మండల గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో జుకల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు పిసిసి ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ గ్రంథాలయ చైర్మన్ అంజయ్య. జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మక్కా జగన్మోహన్ రెడ్డి. మార్కు ఫైట్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ అధ్యక్షులు శివరాజ్ , మాజీ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్ డాకూరి శంకర్ చిట్టిబాబు రంగ సురేష్ గుప్తా. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోషకాహారంపై విద్యార్థులకు అవగాహన



చిలప్ చేడ్,16అక్టోబర్ జనంసాక్షి :- మండల కేంద్రమైనటువంటి చిలప్ చేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు పోషణ మాసం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు, సమతుల ఆహారం గురించి, ఎనిమియా చాలెంజ్ గురించి, వివరించడం జరిగింది. స్థానికంగా దొరికే, 37 రకాల ఆకుకూరల గురించి వివరించడం జరిగింది. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాలను తయారు చేసి స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులకు, పోషకాహారం పై వ్యాసరచన పోటీలు అలాగే డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో గెలుపొందిన వారికి బహుమతులను అందచేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులతో పోషణ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విట్టల్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోషిమాత,చండూరు కాంప్లెక్స్ హెచ్ఎం రమేష్,చిలప్ చేడ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ధనమూర్తి, ఉపాధ్యాయ బృందం ఆదినారాయణ, శంకర్ సింగ్ రాథోడ్, మల్లేశం, రాజ మల్లేశం, నాగమణి, కవిత, ఆర్ ఐ ఎ లు సునీల్ చౌహాన్, వెంకటేశం, ఎంఎల్ హెచ్ పి ప్రతిమ అన్ని గ్రామాల నుంచి విచ్చేసిన అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం జయంతిలో పాల్గొన్న విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ బి.వెంకటరాములు

మల్దకల్అక్టోబర్ 15(జనంసాక్షి)ధరూర్ మండలంమాల్ దొడ్డి గ్రామంలో గురువారం ప్రాథమిక పాఠశాలలో గ్రామస్తులు ఏర్పాటు చేసిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలో విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ బి.వెంకట రాములు పాల్గొని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లైన్ ఇన్స్పెక్టర్ బి.వెంకటరాములు మాట్లాడుతూఎపిజె.అబ్దుల్ కలాం చిన్న వయసులో చదువుకుంటున్న సమయంలో సైకిల్ పై పేపర్ బాయ్ గా పనిచేస్తూ ఇల్లు ఇల్లు తిరిగి వచ్చిన డబ్బులతో పుస్తకాలను కొనుక్కొని కష్టపడి చదివి గొప్ప సైంటిస్ట్ గా ఎదిగారని అన్నారు. భారతదేశానికి రాష్ట్రపతిగా పనిచేస్తూ ప్రపంచంలో కెల్లా ఆదర్శం అయ్యాడని అన్నారు. ప్రతి విద్యార్థి కూడా ఎపిజె.అబ్దుల్ కలాం గారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఆర్టిజన్ కృష్ణ,మాల్ దొడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.



## పశువులకు ఉచిత టీకాలు

తూప్రాన్ అక్టోబర్ 16( జనం సాక్షి):: 7వ విడత జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మనోహరబాద్ లో ని పోతారం గ్రామంలో గాలికుంటు వ్యాధి టీకా నిర్వహించినట్లు పశు వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ తెలిపారు. ఈసందర్భంగా పోతారం



గ్రామంలో 4 నెలల పైబడిన పశువులన్నీటికీ ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో 108 పశువులకు టీకాలు ఇవ్వడం జరిగిందన్నారు గాలికుంటు వ్యాధి వైరస్ వలన సోకుతుందనీ, ఈవ్యాధి సోకడం వల్ల పశువులలో ఉత్పాదక శక్తి ,పునరుత్పత్తి శక్తి స్థామార్థ్యం తగ్గుతుందని పేర్కొన్నారు. ఈవ్యాధి సంభవిస్తే పాడి రైతులకు ఆర్థికంగా ఎక్కువ నష్టం సంభవిస్తుందని,అందువల్ల నాలుగు నెలల వయసు దాటిన దూడలకు,పెద్ద పశువులకు ఏడాదికి రెండు సార్లు అనగా 6 నెలలకు ఒకసారి వ్యాధి నిరోధక టీకాలు కచ్చితంగ ఇప్పించాలని తెలిపారు. ఈకార్యక్రమం లో మెదక్ జిల్లా పశు వైద్య , డాక్టర్ వెంకటయ్య పర్యవేక్షిం చి తగు సూచనలు ఇచ్చినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారి డాక్టర్ లక్ష్మి, లైవ్ స్టాక్ అసిస్టెంట్ రాజిరెడ్డి సిబ్బంది చిరంజీవి గోపాలమిత్ర రామస్వామి పశు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల కురుమలకు ఎస్టీ జాబితాలో చేర్చాలి

రాయికోడు,అక్టోబర్ 16,(జనం సాక్షి) అన్ని విధాలుగా వెనుకబడి గొల్ల కురుమలందరికి కర్ణాటక రాష్ట్రం మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎస్టీ జాబితాలో చేర్చాలని మండల గొల్ల కురుమ హక్కుల పోరాట సమితి కన్వీనర్ మాజీ ఎంపిటిసి నల్లోల ఆగమయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమలందరూ విద్య ఉద్యోగ రాజకీయాల్లో అన్ని విధాలుగా వెనుకబడి ఉన్నారని ఆయన తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంధించి గొల్ల కురుమల అందరికీ ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

# దత్తాత్రేయ సాయిబాబాలను దర్శించుకున్న భక్తులు

శివ్వంపేట అక్టోబర్ 16 జనంసాక్షి: గూడూరు గ్రామ శివారులోని శ్రీ గురుఫితం లో కొలువైన శ్రీ షిరిడి సాయి బాబా, దత్తాత్రేయ మహాస్వామి పంచాయతాన గురుపరంపర దేవాలయంలో మూల మూర్తులను గురువారం భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు శ్రీ షిరిడి సాయిబాబాకు, దత్తాత్రేయ మహాస్వామి వారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు తర్వాత అష్టోత్తరం, హారతి, నైవేద్యం పూజారులు శక్తి తివారి, ఆషు తివారిల ఆధ్వర్యంలో ఈ పూజాదులు వైభవంగా జరిగాయి. పూజలు ముగిసిన తర్వాత గురుపిఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగొని శివ కుమార్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ లు సంయుక్తంగా భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ శివ కుమార్ గౌడ్ దత్తాత్రేయ సాయిబాబా దేవాలయాలతో ఈ ప్రాంతం భక్తి భావాలతో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడుతుందన్నారు. ఇక్కడకు వచ్చే భక్తులకు దైవానుగ్రహంతో పాటు వారి జీవితల్లో మార్పులు వచ్చి వారు వృద్ధిలోకి రావడం శుభ పరిణామమంమన్నారు. గురు పీఠంలో ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ షిరిడి సాయిబాబాకు మధ్యాహ్న హారతి అలాగే సా



యంత్రం 6 గంటలకు దూప్ హారతి, రాత్రి 8 గంటల 30 నిమిషాలకు షేజ్ హారతి ఉంటుందని శివ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, ట్రస్టు సభ్యులు రాజం భిక్షపతి యాదవ్ నాయకులు యాదగిరి యాదవ్, వీరస్వామి, సిబ్బంది సత్యనారాయణ గౌడ్, పోల్దాస్ వెంకట్ స్వామి, వజ్జ రాజు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సచిన్ , వినోద్ కాంబ్లీ లను స్ఫూర్తిగా తీసుకోవాలి

**జోగిపేట అక్టోబర్ 16(జనం సాక్షి) :** క్రికెట్ లోసచిన్ టెండుల్కర్ వినోద్ కంబ్లీలను స్ఫూర్తిగా తీసుకోవాలని , రంజీలలో ఆడేటప్పుడు సచిన్ మిత్రుడు వినోద్ కాంబిలి పరుగుల వరద కురిపిస్తే భారత జట్టులోకి వచ్చాక, మత్తు పానీయాలకు బానిస అయిన వినోద్ కంప్లి



వెనకబడి పోగా ఏ అలవాటు లేని సచిన్ టెండుల్కర్ ప్రపంచంలో మేటి ఆటగాడు అయ్యాడని ఇది గుర్తుంచుకొని యువత మెలగాలని మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి తెలిపారు జోగిపేటలో ఎయిట్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు టిఆర్ఎస్ నాయకులు జిన్నా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్నాయి, ఇందులో గెలుపొందిన కేకే టీంకు పదివేల నగదు, రన్నర్ కు 5000 బహుమతి ప్రధానం చేసి ఆయన మాట్లాడారు. ఓడిన వారు నిరుత్సాహ పడకుండా గెలుపు కోసం కృషి చేయలన్నారు క్రీడలు మానస ఉల్లాసానికి దో హా దపడతాయన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మల్లికార్జున గుప్తా డిపి నాగభూషణం, మాజీ ఎంపీపీ రామా గౌడ్. టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉదయ్ బాబు మోహన్, టిఆర్ఎస్ నాయకులు బిర్లా శంకర్, చాపల వెంకటేశం, ఫైసల్, నాగరాజు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నేర్పించే బాధ్యత ఉపాధ్యాయులదే



చేర్యాల (జనంసాక్షి) : విద్యార్థులకు చదవడం-రాయడం నేర్పించారు కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిద్దిపేట డీఈవో ఈ. శ్రీనివాస్ రెడ్డి సూచించారు. గురువారం చేర్యాల మండలంలోని గర్జకుంట, దొమ్మాట ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులను క్రీడలతోపాటు రాయడం చదివించడం ధారాళంగా వచ్చేటట్లు చూడాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ ఆన్ లైన్ లో ప్రతిరోజు వంద శాతం హాజరు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. టీచర్ లెర్నింగ్ మెటీరియల్ ఉన్నత పాఠశాలలో ఐఎఫ్ పీ ప్యానల్ ను ఉపయోగిస్తూ పాఠ్య బోధన నిర్వహించాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించి నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశాలు ఇచ్చారు. వారి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, జంగిటి కనకరాజు ఉన్నారు.

## మనస్థాపంతో భర్త ఆత్మహత్య

చేర్యాల (జనంసాక్షి) : భార్య కాపురానికి రాలేదని మనస్థాపానికి గురై భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన మద్దూరు మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గాగిళ్ళపూర్ గ్రామానికి చెందిన ఏలూరి రామకృష్ణ అనే వ్యక్తి కుటుంబ కలహాలతో తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు గ్రామస్తులు తెలిపారు.మృతుడికి భార్య ఒక కూతురు ఉన్నారు.గత కొంత కాలంగా భార్యాభర్తల మధ్య అవుతుండటంతో పలు మార్లు పెద్దమనుషల సమక్షంలో మాట్లాడిన తన భార్య వినకుండా వారి తల్లిగారి ఇంటిదగ్గరే ఉంటుంది. బుధవారం రామకృష్ణ మరోసారి అత్తగారింటికి వెళ్లి తన భార్యను తమ ఇంటికి రావాల్సిందిగా కోరిన తను రాను అని కరాకండిగా చెప్పడంతో మనస్థాపనతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న మద్దూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు స్వీకరించి శవ పంచనామ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించిన అనంతరం మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఏఐసీసీ అబ్జర్వర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

రాయికోడు,అక్టోబర్16, (జనం సాక్షి) : జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎన్నిక అభిప్రాయ సేకరణ (సంఘటన్ సృజన్ అభియాన్) నియోజకవర్గ కేంద్రమైన జోగిపేటలో గురువారం ఏఐసీసీ పరిశీలకులు శ్రీమతి జయరిత ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి,అంజయ్య, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దన్న పాటిల్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నరసింహులు తో పాటు పలువురు నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బసవరాజ్ పటేల్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విదర్శన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు,ఏ ప్రభాకర్,నాయకులు సుల్తాన్, నజీర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఒగ్గు శ్రీనివాస్,పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో పోషకాహార స్థితిని మెరుగుపరచాలి

అల్లాదుర్గం అక్టోబర్ 16 (జనంసాక్షి) : మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం పోషణ్ అభియాన్ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నప్రాస న, సామూహిక అక్షరాభ్యాసం చేశారు. సూపర్వైజర్ నాగమణి జంక్ ఫుడ్ పై అంగన్వాడి సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ డిపా ర్ట్మెంట్ జయలక్ష్మి అంగన్వాడి సిబ్బంది ఆశావర్కర్లు, గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికలు, పాల్గొన్నారు.

## పాతనేరస్థులకు సీఐ కౌన్సిలింగ్

అల్లాదుర్గం (జనంసాక్షి) : పాతనేరస్తులు ఎలాంటి నేరాలకు పాల్పడకుండా సమాజంలో సత్ప్రవర్తనతో జీవించాలని సద్బు ద్ధితో ఉండాలని అల్లాదుర్గం సిఐ ,రేణుక రెడ్డి అన్నారు. ఉన్నతాధికా రుల ఆదేశాల మేరకు అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్థులను అందరినీ పిలిచి వారి సత్ప్రవర్తనకు పలు సూచనలు చేస్తూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండ సద్బుద్ధితో ఉండాలని వారికి తెలియజేశారు.వారిపై నిఘా పెట్టి ఎలాంటి నేరాలు చేయకుండా పెట్రోలింగ్ సిబ్బందితో చెక్ చేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో ఎస్సై శంకర్, ఏ ఎస్సై గాలయ్య ఉన్నారు.

## సిద్దిపేట డీసీసీ అధ్యక్ష పదవికి "పుర్మ" నామినేషన్



చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 16 : సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి కోసం చేర్యాల పట్టణానికి చెందిన సీనియర్ రాజకీయ వేత్త, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి గురువారం జిల్లా కేంద్రంలో నామినేషన్ దాఖలు వేశారు. సిద్దిపేట జిల్లాలోని చేర్యాల ప్రాంతంలో పలు కీలక పదవుల్లో పనిచేస్తూ సీనియర్ రాజకీయ వేత్తగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఎదిగి చేర్యాల ఎంపీటీసీగా, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పనిచేశారు. సుమారు 40 సంవత్సరాలుగా రాజకీయాల్లో పనిచేస్తూ ఎన్నో ఆటుపోట్లను సైతం ఎదుర్కొన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషిస్తూ చేర్యాల ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం జరిగిన ఉద్యమంలో జేఏసీ వైస్ చైర్మన్ గా కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ కార్యకర్తలకు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నారు. తమకు అవకాశం ఇవ్వాలని సిద్దిపేట జిల్లా ఎన్నికల ఇంచార్జి ఏఐసీసీ పరిశీలకులు జ్యోతి రావుటల కి నామినేషన్ దరఖాస్తును అందజేసి కోరారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



రాయికోడు,అక్టోబర్ 16,(జనం సాక్షి) మండలంలోని అన్ని గ్రామాలలో పశువులన్నిటికీ ముందు జాగ్రత్తగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వనున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ పాండ్యాన్ తెలిపారు. ఇప్పటి వరకు రైకోడ్ ఇటుకేపల్లి సంగాపూర్ కోడూర్ తదితర గ్రామాలలో 253 పశువులకు చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు.జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నవంబర్ 3 వరకు అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది తదితరులున్నారు.

## రైస్ మిల్ వేలం.. ధర తగ్గు ముఖం



పాపన్నపేట, అక్టోబర్ 16 (జనంసాక్షి): కొత్తపల్లి రైతు సేవా సహకార సంఘం రైస్ మిల్ (లీజు) నిర్వహణకు గురువారం సొసైటీ కార్యాలయంలో వేలంపాట నిర్వహించారు. ఒక సంవత్సర నీర్ణిత కాలానికి గాను రూ. 3 లక్షలకు అన్నారం గ్రామానికి చెందిన అశోక్ వేలం పాటలో ఈ హక్కు ను దక్కుంచుకున్నా రు. గత సంవత్సరం రూ. 6.70 లక్షలకు కుర్తివాడ గ్రామానికి చెందిన పాండురంగం హక్కు పొందారు. కాగా ఈ ఏడాది వేలం పాటలో ధర భారీ స్థాయిలో తగ్గుముఖం పట్టింది. అల్లాదుర్గం క్లస్టర్ అధి.కారి ఫయాజోద్దీన్, కార్యదర్శి ఆర్.వెంకటేశ్వర్లు,సంఘం చైర్మన్ త్యార్ల రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించాలి : జిల్లా కలెక్టర్



పాపన్నపేట, అక్టోబర్ 16 (జనంసాక్షి) :నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వరిధాన్యం కొనుగోళ్లు జరగాలని,దశల వారీగా జరిగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు వెంటనే లబ్ధిదారులకు అందేలా క్షేత్ర స్థాయిలో కృషి చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. గురువారం పొడిచన్ పల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ..ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోళ్లు జరగాలని ఏ కేంద్రం లోను ఎలాంటి సమస్య రాకుండా చూడాలని అధికారులకి తెలిపారు. ధాన్యం తేమ శాతాన్ని సరిగ్గా నిర్ధారించాలన్నారు.

## బంద్ ఫర్ జస్టిస్ కు ఏఐవైఎఫ్ మద్దతు

బెజ్జంకి,అక్టోబర్ 16,(జనం సాక్షి): బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సం ఘాలతో ఏర్పడిన బిసి ఐక్య కార్యాచరణ కమిటీ(బిసి జెఎసి)బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు ఏఐవైఎఫ్ బెజ్జంకి మండల సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరేణి మహేష్ తెలిపారు.బంద్ లో ప్రత్యక్షంగా మండల వ్యాప్తంగా పాల్గొంటామని బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగుతామని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం అలుపెరుగని పోరాటం చేస్తామని అన్నారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు రొడ్డ చరణ్,అంతటి రాకేష్,సంగెం కృష్ణ,కల్లూరి శ్రీనివాస,బండిపెల్లి మల్లయ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

